ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 26 ] [ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 4
Total No. of Questions : 26 ] [ Total No. of Printed Pages : 4

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 262-L (NS)**

**Code No. : 262-L (NS)**

# ಕಲಿಕೆಯನ್ನು ಅನುಕೂಲಿಸುವುದು — ಸಮಾಜ ವಿಜ್ಞಾನ (ಐಚ್ಛಿಕ ವಿಷಯ)

# FACILITATING LEARNING — SOCIAL SCIENCE ( OPTIONAL )

(ತೆಲುಗು ಭಾಷಾಂತರ)

( Telugu Version )

**(ಹೊಸ ಪಠ್ಯವಸ್ತು)**

**( New Syllabus )**

ದಿನಾಂಕ : 02. 07. 2015 ]
Date : 02. 07. 2015 ]

ಸಮಯ : ಮಧ್ಯಾಹ್ನ 2.00 ರಿಂದ 5.00 ರವರೆಗೆ ] [ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 60
Time : 2.00 P.M. to 5.00 P.M. ] [ Max. Marks : 60

*ಅಭ್ಯರ್ಥಿಯ ನೋಂದಣಿ ಸಂಖ್ಯೆ*
*Register Number of the Candidate*

## భాగము – I

కింది వాటికి నాలుగు పర్యాయ జవాబులున్నాయి. అందు ఒక్కటి మాత్రమే సరియైనది. దానిని ఎన్నుకుని జవాబు పత్రంలో రాయండి. ప్రశ్నలన్నియూ తప్పనిసరి. 10 × 1 = 10

1. మునుపు 'సమాజ శాస్త్రం' అని పిలువబడు విషయాన్ని నేడు 'సమాజ విజ్ఞానం' అని పిలువ బడుతూవుంది. ఇందుకు కారణం
   (A) ఆధునిక కాలంలో పతిదీ విజ్ఞానంతో కూడివుంది
   (B) సమాజశాస్త్రం కూడా విజ్ఞానపు ఒక భాగమే
   (C) 'విజ్ఞానం' అనుపదం విద్యార్థులను ఆకర్షిస్తుంది
   (D) విషయ వస్తువును వైజ్ఞానికంగా అధ్యయనం చేయడమైనది
2. భారతదేశం మతాతీత దేశంగా పరిగణింపబడుటకు కారణం
   (A) ఈ నేల యొక్క చట్టాలు మతాలన్నిటికి అతీతంగావున్నాయి
   (B) భారతదేశం జాతిరహిత దేశం
   (C) ఈ నేల యొక్క చట్టా ప్రతి మతానికి ప్రత్యేకంగా వున్నాయి
   (D) చట్టాలను మతం యొక్క చట్టానికి లోబడి తయారుచేయడమైంది

3. 5E నమూనా విధానంలో కొత్త విషయాన్ని మరియు భావనను ప్రవేశపెట్టెది దశ ఏదనగా

(A) విస్తరణ ( Elaborate ) (B) తలపెట్టుకొను (Engage )

(C) వివరణ ( Explain ) (D) పరిశోధించుట ( Explore )

4. భారత స్వాతంత్ర్య సంగ్రామం యొక్క ముఖ్యమైన సంఘటనల అనుక్రమం

(A) దండి సత్యాగ్రహం, ఖిలాఫత్ , క్విట్ ఇండియా, సహాయ-నిరాకరణ

(B) క్విట్ ఇండియా, దండి సత్యాగ్రహం, ఖిలాఫత్ , సహాయ-నిరాకరణ

(C) సహాయ-నిరాకరణ, ఖిలాఫత్ , దండి సత్యాగ్రహం, క్విట్ ఇండియా

(D) ఖిలాఫత్ , సహాయ-నిరాకరణ, క్విట్ ఇండియా, దండి సత్యాగ్రహం

5. ఒక కొంతమంది విద్యార్థులుకలిసి సౌరవ్యూహం నమూనాను తయారుచేసారు. రివైస్డ్ టాక్సానమి యొక్క ఏ ప్రక్రియకు ఇది సంబంధించింది ?

(A) అవగాహన ( Understanding ) (B) సృష్టించుట ( Creating )

(C) విశ్లేషణ ( Analysing ) (D) స్మరించుకొనుట ( Remembering )

6. టెక్స్ట్ , ఆడియో, చిత్రాలు, వీడియో మొ. వాటి విద్యున్మాన కలయికను ఇలా అంటారు

(A) సినిమాలు (B) టెలివిషన్

(C) ఇంటర్‌నెట్ (D) మల్టిమీడియా

7. సమాజ విజ్ఞానపు బోధన మరియు అభ్యసనకె అవసరమగు వస్తువులన్నిటిని సమీకరించి ప్రదర్శింపబడు స్థలం

(A) పాఠశాల (B) వనరుల గది

(C) గ్రంథాలయం (D) పురాతత్వ వస్తుప్రదర్శనశాల

8. ఒక విద్యార్థి యొక్క శైక్షణిక సాధనలను అవగాహన చేసుకొనుటకు ఉత్తమమైన ఆధార పత్రం ఏదనగా

(A) అబ్జర్వేషన్ రికార్డు (B) రిపోర్ట్స్

(C) పోర్టుఫోలియో (D) ఆల్బం

9. ప్రత్యేక సామర్థ్యాలుగల విద్యార్థులను మూల్యాంకనం చేయునపుడు వేర్వేరు విధానాలు ఎంచుకోవాలి ఎందుకనగా

(A) అటువంటి పిల్లలు సాధారణ పిల్లల వేగంతో జవాబులు చెప్పలేరు

(B) మూల్యాంకనం సులభమగును

(C) పిల్లలందరిని తరువాత తరగతికి ఉత్తీర్ణత చేయాలిగనుక

(D) వ్యక్తిగత తేడాలను గౌరవించడం అవసరం కాబట్టి

10. నిరంతర మరియు సమగ్ర మూల్యాంకనం యొక్క ముఖ్యమైన ఉపయోగం ఏదనగా

(A) విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి సాధన

(B) సరైన ఫీడ్ బ్యాక్ అందించడం

(C) విద్యార్థుల తప్పుల సరిదిద్దడం

(D) విద్యార్థులను తదుపరి తరగతికి ఉత్తీర్ణులను చేయుట

## భాగము – II

కింది వాటిలో ఏవేని ఐదు ప్రశ్నలకు అర్ధపుటకు మించకుండ జవాబు రాయండి : $5 \times 2 = 10$

11. సమాజ విజ్ఞానం విషయం అభ్యసించుటకు గల విధానాల వివిధ దశలు ఏవి ?
12. చరిత్ర మరియు భూగోళ శాస్త్రం నడుమ ఆంతరిక సంబంధాన్ని విశ్లేషించండి.
13. రాజ్యాంగం అనగానేమి ? ఒక దేశానికి రాజ్యాంగం యొక్క అవసరాన్ని పరిశీలించండి.
14. స్వతంత్ర విలువలను పెంచుకోడానికి విద్యార్థులకు పౌరనీతి చక్కగా సరిపోతుంది. చర్చించండి.
15. సైకోమోటార్ డొమైన్‌లో రెండు విభాగాలను మాత్రం క్లుప్తంగా వివరించండి.
16. సమాజ విజ్ఞానపు తరగతిలో క్లిష్ట ఉపాధ్యాయత్వమును అన్వయింపచేయుటకు ఏవేని నాలుగు సరైన సందర్భాలను సూచించండి.
17. శివాజి యొక్క పరిపాలనను తెల్పు కాలరేఖను తయారుచేయండి.
18. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి నిరంతర మరియు సమగ్ర మూల్యాంకనం తప్పనిసరి సమర్థించండి.

## భాగము – III

ప్రతి ప్రశ్నకు ఒక పర్యాయ ప్రశ్న ఇవ్వబడింది. వాటిలో ఏదేని ఒకదానికి మాత్రం ఒక పుటకు మించకుండ జవాబు రాయండి : $8 \times 5 = 40$

19. సమాజ విజ్ఞానం యొక్క అర్థం తెల్పండి. ఈ విషయపు విస్తృతిని తెల్పండి.

*లేదా*

పాఠశాలలో సమాజ విజ్ఞాన అధ్యయనపు ప్రాముఖ్యతను వివరించండి.

20. ఆస్ట్రేలియా యొక్క ఏవేని ఐదు ప్రత్యేక రూపురేఖలు వివరించండి. దీనిని మీరు మీ విద్యార్థులకు ఎలా ప్రవేశపెట్టగలరు ?

*లేదా*

భారత దేశంలో 19వ శతాబ్దపు సంస్కరణోద్యమంలో చోటుచేసుకున్న సామాజిక మార్పులను రాయండి. ప్రస్తుత సమాజానికి అవి ఏవిధంగా సరిపోతాయో వివరించండి.

21. మీకిష్టమైన ఉపఘటకానికి 5E మాదిరి విధానపు 'ఎంగేజ్' మరియు 'ఎక్స్‌ప్లోర్' దశలకు లెసన్‌ప్లాన్ తయారుచేయండి.

*లేదా*

మీ విద్యాసంస్థ యొక్క నమూనా చిత్రం గీయండి. అందులో దిక్కులను మరియు ముఖ్యమైన స్థలాలను స్పష్టంగా గుర్తించండి.

22. సమాజ విజ్ఞానంలో మీకిష్టమైన ఉప-ఘటకం ఆధారంగా భావనల పట్టీచేయండి. ఈ భావనలను ప్రవేశపెట్టడానికి మీరు ఏర్పరచు ఏవేని నాలుగు కృత్యాలను వివరించండి.

*లేదా*

సమాజ విజ్ఞానంలో తగిన ఒక పాఠ్యాంశాన్ని చర్చకు సూచించండి. చర్చను మీరేవిధంగా ఏర్పాటుచేయగలరో వివరించండి.

23. కింది వాటిలో ఏదేని యూనిట్‌ను బోధించుటలో ICT ని ఏవిధంగా ఉపయోగించుకోగలరో వివరించండి.

(A) అంటార్కిటిక		(B) భారతదేశ ప్రథమ స్వాతంత్ర సంగ్రామం

*లేదా*

సమాజ విజ్ఞానం బోధనలో సప్లిమెంటరీ రీడింగ్ మెటీరియల్స్‌ను మీరెట్లు ఉపయోగించుకుంటారు ? ఐదు ఉదాహరణలు తెల్పండి.

24. సమాజ విజ్ఞాన బోధన జయప్రదంలో సముదాయిక వనరులు ఉపయోగకరం. ఈ నిర్వచనాన్ని నాలుగు ఉదాహరణలతో సమర్థించుకోండి.

*లేదా*

చరిత్ర బోధనా సమయంలో మ్యాపులను ఉపయోగించుకోవడం ఉపాధ్యాయుడికి తప్పనిసరి మరియు అనివార్యం. ఉదాహరణలతో చర్చించండి.

25. సమాజ విజ్ఞానంలో మూల్యాంకనానికి ఏవేని ఐదు తంత్రాలను మరియు తగు పరికరాలను వివరించండి. ప్రతి దానికి తగు ఉదాహరణలు తెల్పండి.

*లేదా*

ఒక ఇన్‌క్లూసివ్ తరగతిలో ప్రత్యేక సామర్థ్యంగల విద్యార్థులను మూల్యాంకనం చేయుటకు మీరు అలవరచుకొను విధానాలేవి ? వివరించండి.

26. వ్యాసరూప ప్రశ్నలు మరియు లక్ష్యాత్మక విధాన ప్రశ్నల నడుమ తేడాలు చర్చించండి.

*లేదా*

సమాజ విజ్ఞానంలో నిరంతర మరియు సమగ్ర మూల్యాంకనం యొక్క ప్రాముఖ్యత ఏమిటి ? CCE మరియు సంకలనాత్మక మూల్యాంకనం నడుమ తేడాలు పరిశీలించండి.